ఎల్‌ఎల్‌బీతో పాటు..

ఎల్‌ఎల్‌బీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నా. మరోపక్క దూరవిద్య/ ఆన్‌లైన్‌లో సివిల్ కేసులపై కోర్సులు చేయాలనుంది. వీటిని ఏ యూనివర్సిటీలు అందిస్తున్నాయి? ప్రాక్టీస్ చేయడానికి ఏ కోర్సులు ఉపయోగపడతాయి? - టి.అభిలాష్ కుమార్

■ ఎల్‌ఎల్‌బీ చదువుతూనే వివిధ రకాల సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులు చదవడం వల్ల విషయ పరిజ్ఞానాన్ని మెరుగుపర్చుకోవచ్చు. ఎల్‌ఎల్‌బీ చదువుతూనే యుడెమి నుంచి ఎసెన్షియల్ ఫౌండేషన్స్ ఫర్ యాస్పైరింగ్ పారాలీగల్స్ ఆన్‌లైన్ కోర్స్ కానీ, లాయిడ్ కాలేజ్ దిల్లీ నుండి ఆన్‌లైన్ డిప్లొమా కోర్స్ ఇన్ సివిల్ లిటిగేషన్ స్కిల్స్ కోర్సు కానీ చేయొచ్చు. లాసీఖో నుంచి సర్టిఫికెట్ కోర్స్ ఇన్ అడ్వాన్స్‌డ్ సివిల్ లిటిగేషన్: ప్రాక్టీస్, ప్రొసీజర్ అండ్ డ్రాఫ్టింగ్ ఆన్‌లైన్ కోర్సునూ చేయవచ్చు. దీనివల్ల మీరు భవిష్యత్తులో మంచి లాయర్‌గా రాణించే అవకాశం ఉంటుంది. ఆసక్తి ఉంటే సైబర్ లా, ఫోరెన్సిక్ లా, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, మీడియా లాస్, డ్రాఫ్టింగ్- నెగోషియేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కాంట్రాక్ట్స్, ఫ్యామిలీ డిస్‌ప్యూట్ రిజల్యూషన్, ఏవియేషన్ లా అండ్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ లాంటి కోర్సులను నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా లాంటి నేషనల్ యూనివర్సిటీల నుంచి దూరవిద్య ద్వారా చేసే ప్రయత్నం చేయండి. లా డిగ్రీ పూర్తయిన తరువాత ఎవరైనా సీనియర్ లాయర్ దగ్గర అసిస్టెంట్‌గా చేరి న్యాయవాద వృత్తిలో మెలకువలు నేర్చుకోండి. ఎల్‌ఎల్‌బీ లాంటి వృత్తివిద్యా కోర్సుల్లో విషయ పరిజ్ఞానంతో పాటు వృత్తి నైపుణ్యాలు చాలా అవసరం. ఈ నైపుణ్యాలు అనుభవంతోనే మెరుగుపడతాయి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నోటిఫికేషన్స్

ప్రవేశాలు

ఇగ్నో కేంద్రాల్లో మూడు ప్రోగ్రాములు

బీఈడీ

న్యూదిల్లీలోని ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) దేశవ్యాప్త ఇగ్నో కేంద్రాల్లో జనవరి 2024 నుంచి ప్రారంభమయ్యే బీఈడీలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50% మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ/ మాస్టర్స్ డిగ్రీ (సైన్సెస్/ సోషల్ సైన్సెస్/ కామర్స్/ హ్యూమానిటీస్) లేదా 55% మార్కులతో బీఈ, బీటెక్ (సైన్స్, మ్యాథమెటిక్స్). ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులై ఉండాలి.

పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్

దేశవ్యాప్తంగా ఉన్న ఇగ్నో కేంద్రాల్లో జనవరి 2024 నుంచి ప్రారంభమయ్యే పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్ ప్రోగ్రాంలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నారు.
అర్హత: పదో తరగతి లేదా 10+2, డిప్లొమా (జీఎన్ఎం)తో పాటు ఇన్‌సర్వీస్ నర్సుగా పని అనుభవం. **బోధనా మాధ్యమం:** ఇంగ్లిష్. **వ్యవధి:** మూడు నుంచి ఆరేళ్లు.

పీహెచ్‌డీ

దేశవ్యాప్తంగా ఉన్న ఇగ్నో కేంద్రాల్లో జులై, 2023 సెషన్‌కు పీహెచ్‌డీ ప్రోగ్రాంలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నారు.
విభాగాలు: పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, ఫైన్ ఆర్ట్స్, కామర్స్, మేనేజ్‌మెంట్, ఎడ్యుకేషన్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్, విమెన్స్ స్టడీస్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, డెవలప్‌మెంట్ స్టడీస్, కంప్యూటర్ సైన్స్, హిందీ, ఇంగ్లిష్ తదితరాలు.
అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ.
ఎంపిక: ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా సీటు కేటాయిస్తారు.
యూజీసీ- నెట్/ యూజీసీ- సీఎస్ఐఆర్ నెట్/ గేట్/ సీడ్ తదితర జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఇగ్నో ప్రవేశ పరీక్ష నుంచి మినహాయింపు ఉంటుంది.

ఈ మూడు ప్రోగ్రాములకూ...
పరీక్ష ఫీజు: రూ.1000.
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ: 31-12-2023.
పరీక్ష తేదీ: 07-01-2024.
వెబ్‌సైట్: http://ignou.ac.in/ignou/studentzone/adminssionanouncement/1

ఐఐటీఎం తిరుచిరాపల్లిలో పీహెచ్‌డీ

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ తిరుచిరాపల్లి- 2024 విద్యా సంవత్సరానికి పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
స్పెషలైజేషన్లు: ఎకనామిక్స్ అండ్ పబ్లిక్ పాలసీ, ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ అండ్ అనలిటిక్స్, మార్కెటింగ్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ అండ్ డెసిషన్స్ సైన్సెస్, ఆర్గనైజేషనల్ బిహేవియర్ అండ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, స్ట్రాటజీ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్.
అర్హత: ఏదైనా విభాగంలో డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ లేదా సీఏ/ ఐసీడబ్ల్యూఏ/ సీఎస్.
దరఖాస్తు రుసుము: రూ.1000. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది. **దరఖాస్తులకు చివరి తేదీ:** 31-01-2024.
వెబ్‌సైట్: https://www.iimtrichy.ac.in/en/dpm

ఐఐఎం ఇందౌర్‌లో ...

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఇందౌర్- 2024 విద్యా సంవత్సరానికి డాక్టోరల్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ (డీపీఎం)లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
స్పెషలైజేషన్లు: కమ్యూనికేషన్, ఎకనామిక్స్, ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ అండ్ క్వాంటిటేటివ్ టెక్నిక్స్, ఆర్గనైజేషనల్ బిహేవియర్ అండ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్.
అర్హత: ఏదైనా విభాగంలో డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ. లేదా సీఏ, ఐసీడబ్ల్యూఏ, సీఎస్.
దరఖాస్తు రుసుము: రూ.1000. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ కేటగిరీకి రూ.500.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15-02-2024. **వెబ్‌సైట్:** https://www.iimidr.ac.in/

సాంఘిక సంక్షేమ కళాశాలలో అగ్రి బీఎస్సీ

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ నిర్వహించే జగిత్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ అగ్రికల్చర్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరం బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాల ప్రకటన విడుదలైంది. **కోర్సు వ్యవధి:** నాలుగేళ్లు. అర్హులైన బాలికలు డిసెంబర్ 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైతే ఉచిత విద్య, వసతి సౌకర్యాలు అందుతాయి.
సీట్ల సంఖ్య: 09. **అర్హతలు:** డిప్లొమా (అగ్రికల్చర్/ సీడ్ టెక్నాలజీ/ ఆర్గానిక్ అగ్రికల్చర్) ఉత్తీర్ణులైన బాలికలు అర్హులు. అగ్రిసెట్ 2023 ర్యాంకు సాధించి ఉండాలి. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2,00,000 (పట్టణ ప్రాంతం), రూ.1,50,000 (గ్రామీణ ప్రాంతం) మించకూడదు.
వయసు: 17 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి. **సీటు కేటాయింపు:** అగ్రిసెట్ 2023 ర్యాంకు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 19.12.2023.
వెబ్‌సైట్: https://www.tswreis.ac.in/

లక్షల కోట్ల జీవరాశులకు ఆలవాలమైన ఈ భూమ్మీద అన్నీ ప్రకృతికి లోబడి జీవిస్తుంటాయి.. కానీ ఒక్క మనిషి మాత్రమే స్వార్థ ప్రయోజనాల కోసం ఆలోచిస్తూ పర్యావరణ సమతుల్యతకు భంగం వాటిల్లేలా నిర్ణయాలు తీసుకుంటూ భవిష్యత్ తరాలకు ముప్పుగా పరిణమిస్తుంటాడు. ఇటువంటి సందర్భాల్లో ఆ తీరును ప్రశ్నిస్తూ, పుడమి పరిరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తారు పర్యావరణ న్యాయవాదులు! వాతావరణ మార్పులు వేగంగా సంభవిస్తున్న ఈ కాలంలో 'ఎన్విరాన్‌మెంటల్ లా' విద్యార్థులకు అవకాశాలు మెరుగుపడుతున్నాయి. ఈ కెరియర్ గురించి ముఖ్య వివరాలు తెలుసుకుందామా..!

పర్యావరణాన్ని కాపాడే 'లా'!

ప్రస్తుత సమాజంలో పర్యావరణం పట్ల అందరికీ అవగాహన, బాధ్యత ఉండాలన్నది వాస్తవం. వాతావరణ మార్పులు, అడవుల నరికివేత, జీవరాశులు అంతరించిపోవడం.. వంటివన్నీ నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలు. ఇందులో నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించే వ్యక్తుల, సంస్థల విషయంలో చట్టం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఇక్కడే పర్యావరణ లాయర్ల అవసరం ఏర్పడుతుంది. వాతావరణ సమస్యలు, కాలుష్యం, వృథాల నిర్వహణ.. వంటి వివిధ అంశాలన్నీ దీని పరిధిలోకి వస్తాయి. గాలి-నీటి నాణ్యత, వేట, చేపల వేట, రసాయన భద్రత, అటవీ సంరక్షణ, అంతరించిపోతున్న జాతుల పరిరక్షణ... వంటి అంశాలు సైతం పర్యావరణ పరిరక్షణతో ముడిపడి ఉన్నాయి.

వాతావరణాన్ని కాపాడటానికి సంబంధించిన చట్టాలు, పాలసీలు, రెగ్యులేషన్స్ వంటివన్నీ 'ఎన్విరాన్‌మెంటల్ లా'లో ఉంటాయి. మన దేశంలో ఎన్నో ముఖ్యమైన సహజ సంపదలు ఉన్నాయి. భారత్ వాతావరణ అవసరాలు, ఇబ్బందులు మిగతా ప్రపంచంతో పోలిస్తే వేరు. దీనికి తగ్గట్టుగా గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణ చట్టాలు మన దేశ అవసరాలకు తగిన విధంగా అప్‌డేట్ అవుతూ వచ్చాయి. సుప్రీంకోర్టు తీర్పులతో ఎప్పటికప్పుడు నూతనంగా మార్పులు చోటుచేసుకున్నాయి. నిలకడైన అభివృద్ధిలోనూ, వాతావరణ సమస్యలను పరిష్కరించడంలోనూ ఎన్విరాన్‌మెంటల్ చట్టాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి.

ఎక్కడ?

ఎన్విరాన్‌మెంటల్ లా చదువుకున్న వారు లా సంస్థలు, వివిధ సంస్థల లీగల్ డిపార్ట్‌మెంట్లు, పర్యావరణ సంస్థలు, ప్రభుత్వ ఏజెన్సీలు, ఎన్‌జీవోల్లో పనిచేసే వీలుంటుంది. మనదేశంలో వాతావరణ సమస్యలకు సంబంధించిన అంశాలను నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ) చూసుకుంటుంది. ఈ 'లా' విభాగంలో ఇతర లాయర్ల మాదిరిగా అధిక జీతభత్యాలు లేకపోయినప్పటికీ తగిన విధంగా వేతనాలు అందే వీలుంటుంది. అనుభవం, పనిచేస్తున్న సంస్థ, ప్రదేశాన్ని బట్టి ఈ లాయర్ల ఆర్జనలో తేడా ఉంటుంది. ఆదాయం మాట పక్కన ఉంచితే భవిష్యత్తు తరాలకు భరోసానిచ్చే ఈ పవిత్రమైన వృత్తిలో భూమిని పరిరక్షించే బాధ్యతను విద్యార్థులు స్వీకరిస్తారు.

✧ క్లాట్, ఎల్‌శాట్, ఏఐఎల్‌ఈటీ.. వంటి ప్రవేశపరీక్షల ద్వారా కాలేజీల్లో అడ్మిషన్లు పొంది దీనికి సంబంధించిన కోర్సుల్లో చేరవచ్చు.

✧ లీగల్ అనలిస్ట్, లీగల్ కౌన్సెలర్, లా ఆఫీసర్, ఎన్విరాన్‌మెంట్ అడ్వొకేట్ వంటి పోస్టుల్లో కొలువు దీరవచ్చు.

✧ రాష్ట్ర, కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డులు, కార్పొరేట్ కార్యాలయాల్లో కొలువులు లభిస్తాయి.

✧ భారత్‌లోనే కాకుండా యూఎస్ఏ, యూకే వంటి ఇతర దేశాల్లోనూ ఎన్విరాన్‌మెంటల్ లాయర్ల అవసరం చాలా ఉంది.

వివిధ స్థాయుల్లో..

✧ ప్లస్ టూ తర్వాత ఈ దిశగా పయనించి అనుకున్న లక్ష్యం చేరుకోవచ్చు. గ్రాడ్యుయేట్ లెవెల్లో సాధారణ లా డిగ్రీల మాదిరిగానే ఉన్నా, దీనికి సంబంధించి ప్రత్యేకంగా ఎల్‌ఎల్‌ఎం, డిప్లొమా, సర్టిఫికెట్ స్థాయుల్లో కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

✧ మన దేశంలో ఉన్న ప్రముఖ న్యాయ కళాశాలలు అన్నింటిలోనూ ఈ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. నేషనల్ లా యూనివర్సిటీలు, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, ప్రైవేటు వర్సిటీల్లో దీనిపై అధ్యయనం చేయవచ్చు.

ముఖ్యమైన కోర్సులు..



✧ ఎల్‌ఎల్‌ఎం ఇన్ ఆయిల్, గ్యాస్ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ లా ✧ ఎల్‌ఎల్‌ఎం ఇంటర్నేషనల్ లా అండ్ ఎన్విరాన్‌మెంట్ ✧ మాస్టర్ ఇన్ ఎన్విరాన్‌మెంటల్ పాలసీ అండ్ లా ✧ ఎల్‌ఎల్‌ఎం ఇన్ ఎనర్జీ అండ్ క్లైమేట్ చేంజ్
✧ ఎల్‌ఎల్‌ఎం/ఎమ్మెస్సీ ఇన్ ఎన్విరాన్‌మెంటల్ పాలసీ అండ్ గవర్నెన్స్.

ఏం చదువుతారు?

ఇందులో భాగంగా విద్యార్థులు ఎకోసిస్టమ్, ఎకాలజీ, పర్యావరణ సమస్యలకు కారణాలు, దీనివల్ల జరిగే సామాజిక మార్పులు, ఇంటర్నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ లా, కాలుష్య నివారణ చట్టాలు, సహజ వనరుల పునర్వినియోగం, జంతు సంరక్షణ చట్టాలు, వాతావరణ కాలుష్య నివారణ వంటి అంశాలన్నీ చదువుకుంటారు. దేశవిదేశీ నిబంధనలతోపాటుగా స్థానిక చట్టాల గురించి సైతం అధ్యయనం చేస్తారు. వాతావరణానికి సంబంధించి రాజకీయ, న్యాయసంబంధ, సామాజిక అంశాలను తెలుసుకుంటారు. బయోడైవర్సిటీ, బయోసేఫ్టీ, పర్యావరణ పరిరక్షణలో ఎన్‌జీవోల పాత్ర, న్యూక్లియర్ ఎనర్జీ తదితర అంశాలపై లోతుగా నేర్చుకుంటారు.

ప్రముఖ విద్యాసంస్థలు

ఈ కోర్సులను అందిస్తున్న దేశంలోని ముఖ్యమైన విద్యాసంస్థలు..
✧ ఎన్ఎస్‌ఐయూ - బెంగళూరు ✧ ఎన్ఎల్‌యూ - దిల్లీ
✧ ఎన్ఎల్‌యూజేఏ - గువాహటి
✧ హెచ్ఎన్ఎల్‌యూ - రాయ్‌పుర్
ఇవేకాక.. ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేటు యూనివర్సిటీలు, కళాశాలల్లో ఈ కోర్సు అందుబాటులో ఉంది. ప్రాథమిక అవగాహన కోసం అన్ని ప్రముఖ ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌లోనూ లభించే ఎన్విరాన్‌మెంటల్ లా కోర్సులను పరిశీలించవచ్చు.

తాజా ఇంటర్న్‌షిప్‌లు



వర్క్ ఫ్రమ్ హోమ్

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)
సంస్థ: అగ్నిహోత్రి సెక్యూరిటీస్
స్టైపెండ్: నెలకు రూ.4,500
దరఖాస్తు గడువు: డిసెంబరు 29
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యం
☛ internshala.com/i/ffa1c2

స్టాక్ మార్కెట్
సంస్థ: టీమ్ వర్క్ ఫైనాన్షియల్ సొల్యూషన్ సర్వీసెస్ **స్టైపెండ్:** నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 29
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఫైనాన్షియల్ లిటరసీ, ఎంఎస్-ఆఫీస్, స్టాక్‌ట్రేడింగ్, టైమ్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
☛ internshala.com/i/f8472c

సైఫర్ స్కూల్స్
1. టీచింగ్ రియాక్ట్ నేటివ్
స్టైపెండ్: నెలకు రూ.40,000-60,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 29
అర్హతలు: జావాస్క్రిప్ట్, రియాక్ట్, రియాక్ట్ నేటివ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/5193ec

2. టీచింగ్ డెవోప్స్
స్టైపెండ్: నెలకు రూ.40,000-60,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 29
అర్హతలు: అమెజాన్ వెబ్ సర్వీసెస్, అన్‌సిబుల్, డెవోప్స్, డాకర్, గిట్, గిట్‌హబ్, జెన్‌కిన్స్, క్యూబర్‌నెట్స్, సెలేనియం నైపుణ్యాలు
☛ internshala.com/i/2bdf8c

సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ (లినక్స్)
సంస్థ: లినక్స్ న్యూస్
స్టైపెండ్: నెలకు రూ.8,000-12,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 29
అర్హతలు: ఇంగ్లిష్ రాయడం, లినక్స్ నైపుణ్యాలు ☛ internshala.com/i/73ac61

మెషిన్ లెర్నింగ్
సంస్థ: స్కిల్‌స్ట్రీట్ **స్టైపెండ్:** నెలకు రూ.10,000 **దరఖాస్తు గడువు:** డిసెంబరు 29
అర్హతలు: డేటాసైన్స్, డీప్ లెర్నింగ్, మెషిన్ లెర్నింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/d465c3

కంటెంట్ రైటింగ్
సంస్థ: రాస్‌లిన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాన్సెప్ట్స్
స్టైపెండ్: నెలకు రూ.1,000-3,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 28
అర్హతలు: కంటెంట్ రైటింగ్ నైపుణ్యం
☛ internshala.com/i/f2d75e

మార్కెటింగ్
సంస్థ: బ్లూ ప్లానెట్ ఇన్ఫో సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 28
అర్హతలు: డిజిటల్, ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, మార్కెటింగ్ నైపుణ్యాలు ☛ internshala.com/i/7836f8

సేల్స్ అండ్ మార్కెటింగ్
సంస్థ: గ్రూప్ ఫ్యూచరిస్టా
స్టైపెండ్: నెలకు రూ.6,000-10,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 29
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం సేల్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/ad9328

లీడ్ జనరేషన్
సంస్థ: వైడ్‌యూ లాజిస్టిక్స్ యూజీ
స్టైపెండ్: నెలకు రూ.10,000-15,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 28
అర్హతలు: ఈమెయిల్ మార్కెటింగ్, లీడ్ జనరేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/677108

పరీక్షల్లో గుర్తుంటున్నాయా.. మీ పాఠ్యాంశాలు?

సిలబస్‌లోని పాఠాలను పరీక్షల ముందో లేదా సమయం చిక్కినప్పుడో పునశ్చరణ చేసుకుంటాం. చదివినవి మర్చిపోకుండా ఉండాలని ఇలా చేస్తుంటాం. అయితే ఆయా అంశాలను అర్థం చేసుకుంటూ చదవడం చాలా ముఖ్యం. దీనివల్ల ఓసారి పునశ్చరణ చేసుకుంటే.. ఎప్పటికీ మర్చిపోయే ప్రమాదం ఉండదు.

చాలామంది విద్యార్థులు అవకాశం ఉన్నప్పుడల్లా పాఠ్యాంశాలను యాంత్రికంగా మననం చేసుకుంటూ ఉంటారు. పరీక్షల్లో ఎక్కువ మార్కులు సంపాదించడానికి ఇదే సరైన పద్ధతని భావిస్తుంటారు కూడా. సాధారణంగా మొదటిసారి చదివినప్పుడే విషయం చాలావరకూ అర్థమవుతుంది. రెండోసారి 'ఇది నాకు తెలుసు' అనే ఉద్దేశంతోనే చదువుతారు. దాంతో విషయాన్ని లోతుగాకానీ, అదనంగా ఇంకా ఏమైనా సమాచారం తెలుసుకోవాలనే ఆసక్తిగానీ ఉండదు. కేవలం జ్ఞాపకం పెట్టుకోవాలనే ఉద్దేశంతోనే చదువుతారు. ఇలా చేయడం వల్ల కొంతకాలానికి ఆ సమాచారాన్ని మర్చిపోయే అవకాశం ఉంటుంది. అలాకాకుండా అర్థం చేసుకుంటూ చదివితే.. విషయం మీద పూర్తిగా పట్టువస్తుంది. దాంతో అవసరమైనప్పుడల్లా ఆ సమాచారాన్ని చక్కగా రాయగలుగుతారు. కాబట్టి చదివింది గుర్తుంచుకోవడమే ప్రధానం కాకూడదు. అది ఎంతవరకూ అర్థమైందనే దానికీ ప్రాముఖ్యమివ్వాలి.

సొంతంగా కొన్ని ప్రశ్నలు

చదివేటప్పుడు మీకు మీరే కొన్ని ప్రశ్నలు వేసుకుంటూ వాటికి సమాధానాలు రాబట్టాలి. పాఠ్యాంశం చివర ఉండే ప్రశ్నలకూ సమాధానాలు తెలుసుకోవచ్చు. లేదా మీరే సొంతంగా కొన్ని ప్రశ్నలు తయారుచేసుకుని సమాధానాలను రాబట్టవచ్చు. ఇలా చేస్తే విషయం చక్కగా అర్థంకావడం వల్ల త్వరగా మర్చిపోలేరు. ఉదాహరణకు ప్రపంచ చరిత్రలో రెండు దేశాలవారు భాగస్వాములుగా మారి ప్రపంచ వ్యాపారం చేశారనుకుందాం. దాన్ని ఉన్నది ఉన్నట్టుగా చదువుకుంటూ ముందుకు వెళ్లకూడదు. ప్రత్యేకంగా ఆ రెండు దేశాలకు చెందినవారే ఎందుకు భాగస్వాములయ్యారు? వాళ్లను కలిపిన అంశాలేమిటి? వాళ్లకు నౌకా నిర్మాణం తెలుసా? సముద్రయానానికి అవసరమైన పరిజ్ఞానం వాళ్ల దగ్గర ఉందా?.. ఇలాంటి ప్రశ్నలు వేసుకుని సమాధానాలు రాబట్టడం వల్ల విషయం స్పష్టంగా అర్థమవుతుంది. మర్చిపోయి మళ్లీ చదవాల్సిన అవసరం రాదు.

అర్థం చేసుకుంటూ చదివితే.. విషయం మీద పూర్తిగా పట్టు వస్తుంది. దాంతో అవసరమైనప్పుడల్లా ఆ సమాచారాన్ని చక్కగా రాయగలుగుతారు.

అదనపు సమాచారం జోడించాలి

ఒక అంశాన్ని గతంలో మీరు చదివి ఉండొచ్చు. రెండోసారి చదివే సమయానికి దాంట్లో మరి కొన్ని పరిణామాలు చోటుచేసుకునీ ఉండొచ్చు. అప్పుడు ప్రాథమిక విషయానికి అదనపు సమాచారాన్ని జోడిస్తే విషయం సమగ్రంగా ఉంటుంది. ముఖ్యంగా వర్తమానాంశాలను చదివేటప్పుడు ఎప్పటికప్పుడు తాజా పరిణామాలను జోడించడం అలవాటు చేసుకోవాలి. ఈ నైపుణ్యంతో పరీక్షలు బాగా రాయగలుగుతారు. అంతే కాదు ఉద్యోగ నియామక పోటీ పరీక్షలు రాసినప్పుడూ.. ఇంటర్వ్యూల సమయంలోనూ మంచి ఫలితాలను పొందగలుగుతారు.

దృశ్య రూపంలో..

కేవలం టెక్స్ట్‌పై ఆధారపడే కంటే.. డయాగ్రమ్, ఫ్లోచార్ట్‌ల రూపంలో సమాచారాన్ని భద్రపరుచుకుంటే ఎక్కువ కాలంపాటు గుర్తుంటుంది. కళ్లతో చూసిన వాటిని త్వరగా మర్చిపోలేం. ఉదాహరణకు ఒక జీవి పరిణామక్రమాన్ని డయాగ్రమ్ వేసుకుంటే.. ఏ దశ తర్వాత ఏది వస్తుందనేది కంటి ముందు స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే విషయాన్ని ఫ్లాష్‌కార్డ్‌ల రూపంలో భద్రపరిచినా ఎక్కువ కాలంపాటు గుర్తుంటుంది.

నిద్ర లేకుండా చదివితే...

కొందరు విద్యార్థులు చివరి నిమిషం వరకూ చదవడాన్ని వాయిదా వేస్తారు. మర్నాడు పరీక్ష రాయాల్సి ఉండగా.. రాత్రంతా కూర్చుని చదివేస్తారు. నిద్ర లేకుండా హడావుడిగా చదవటం వల్ల అంతా గందరగోళంగా ఉండి, పరీక్ష సవ్యంగా రాయటంలో వెనకబడతారు. ఒకవేళ తర్వాతి సంవత్సరం కూడా ఇదే పాఠ్యాంశం కొనసాగితే.. ప్రాథమిక సమాచారం కూడా గుర్తుండకపోవచ్చు. అందుకే ఏ రోజు పాఠ్యాంశాలను ఆ రోజే చదువుకుంటే ఇలాంటి ఇబ్బంది ఉండదు. తగిన వ్యవధితో పునశ్చరణ చేసుకుంటే సరిపోతుంది.

చదువు
ఏ కోర్సు చదవాలి? ఏ వృత్తిలో ముందుకు వెళ్లాలి? కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలున్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా:
చదువు,
ఈనాడు కార్యాలయం,
అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం,
రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512
edc@eenadu.in